


# కరపత్రం

SINCE 2014

శనివారం డిసెంబర్ 28 2024 | సంపుటి :0 | సంచిక : 79 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## బీసీ రిజర్వేషన్లపై జనవరి 3న ఇందిరా పార్క్ వద్ద భారీ సభ



హైదరాబాద్ : 42 శాతం బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇదే అంశంపై వచ్చే ఏడాది జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బీసీ సంఘాలతో కలిసి ఇందిరా పార్క్ వద్ద భారీ సభ నిర్వహిస్తాం అని కవిత పేర్కొన్నారు.

40 బీసీ సంఘాలతో సమావేశం అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిండానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధాన డిమాండ్‌గా ఉన్న బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా ఎన్నికలు జరపడానికి వీలు లేదు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొంది. బీసీల జనాభా ఎంతో తెలియంది హామీ ఎలా ఇచ్చారు..? జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదు. ఆ 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనివ్వం. మండల కేంద్రాల్లో, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తాం అని కవిత పేర్కొన్నారు.

42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చాకా, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలి. అంత వరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఏటా రూ. 20 వేల కోట్లు బీసీలకు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పింది అని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు.

## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి

దిల్లీ: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. బెళగావి నుంచి నేరుగా దిల్లీ వెళ్లిన సీఎం... అక్కడి నుంచి మన్మోహన్ నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పలువురు ఎంపీలు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.



## మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి







**ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము**
**ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి**
**కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి**
**వారంపాటు దేశంలో సంతాపదినాలు**
**అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు**
**ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం**


2లో

## కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులు పొడిగింపు



హైదరాబాద్: ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (%ఖు=%) దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో జారీ చేసిన ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం ఈనెల 31 వరకు పొడిగించింది. తదుపరి విచారణను అదే రోజుకు వాయిదా వేసింది. గతంలో హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ కేసుపై ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరింది.

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



హైదరాబాద్: సినీ నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు పోలీసులు సమయం కోరారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను సోమవారానికి (డిసెంబరు 30) వాయిదా వేసింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి న్యాయస్థానం విధించిన 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో నేడు ఆయన వర్చువల్‌గా న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు. మరోవైపు సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో విచారణనూ నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. దీనిపై తదుపరి విచారణను జనవరి 10వ తేదీన చేపట్టనున్నట్లు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్‌పైనా విచారణ ఆ రోజే జరగనుంది.

## మన్మోహన్‌కు అనువాదకుడిగా పనిచేశా.. మెచ్చుకున్నారు:



హైదరాబాద్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి సురేశ్ అన్నారు. వాజ్‌పేయి ప్రభుత్వం అమలు చేసిన విదేశాంగ విధానాన్ని ఆయన కొనసాగించారని చెప్పారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలో రష్యాలోని ఇండియన్ ఎంబసీలో పనిచేసినట్లు సురేశ్ తెలిపారు. అనువాదకుడిగా ఆయన్ను చాలా దగ్గరగా చూశానన్నారు. "మన్మోహన్ గొప్ప ఆర్థికవేత్త. వివిధ దేశాల ప్రధానులతో జరిగిన సమావేశాల్లో ఆయనకు అనువాదకుడిగా పనిచేశాను. ఆ సమయంలో ఆయన్ను చాలా దగ్గరగా చూశా. ఎంతో నిరాడంబరంగా ఉండేవారు. మన్మోహన్ హయాంలో అమెరికాతో జరిగిన అణు ఒప్పందం ఎంతో కీలకమైంది. ఆ అంశంలో ఎన్నో విమర్శలు వచ్చినా ముందుకెళ్లారు. రష్యా, ఇతర దేశాలతో భారత్ బంధం పటిష్ఠం అయ్యేందుకు ఆయన చర్యలు తీసుకున్నారు. మన్మోహన్‌కు అనువాదకుడిగా పనిచేసిన సమయంలో ఓ రోజు ఆయన నా వద్దకు వచ్చి ప్రశంసించారు. బాగా అనువాదం చేశారని మెచ్చుకున్నారు. మరింత స్ఫూర్తితో పనిచేసేందుకు అది దోహదపడింది" అని సురేశ్ గుర్తుచేసుకున్నారు.

# సంపాదకీయం

## సేవాదళ్ స్ఫూర్తితో నిర్మాణాత్మక రాజకీయాలు

నన్ను మొదట ఆకట్టుకున్నది వారి గానమే. రాజకీయ సమావేశాలలో పాటలు పాడడం అసాధారణం కదా. గాయకుడు శ్రావ్యంగా పాడుతున్నాడు, మరాఠీ చరణాలను నేను అర్థం చేసుకోలేకపోయినా పాట భావపూర్ణంగా ఉన్నది. ఆ గాయకుడు సంజీవ్ సానే. అతడొక కార్మిక నాయకుడు, బుద్ధి నైశిత్యమున్న రాజకీయ వ్యూహకర్త. ఆ తరువాత బృందగానం ప్రారంభమయింది. ప్రధాన గాయకుడు సంజయ్ ఎమ్‌జి. వృత్తిరీత్యా ఇంజనీరింగ్ ప్రొఫెసర్. నిమ్నజాతులకు చెందిన యువజనులకు థానేలో ఒక 'సంస్కార్ శివిర్'ను నిర్వహించిన వివేకశీలి. ఆయన పేరులోని ఎమ్‌జి అన్న అక్షరాలు 'మంగళ గోపాల్'ను సూచిస్తాయి.. మంగళ తల్లి పేరుకాగా గోపాల్ తండ్రిపేరు. తన పేరులో అమ్మానాన్న పేర్లను చేర్చుకున్న సంస్కారి. నిషా శివుర్కార్ ఏ పాటా పాడలేదు. అయితే ఈ వినమ్రశీలి భర్తలు వదిలివేసిన, గెంటివేసిన 'పరిత్యక్త' మహిళలను సంఘటితం చేసిన సామాజిక కార్యకర్త. ఇది నాకు ఎంతో సంతోషం కలిగించింది. ఇక దృఢ సంకల్పుడు అయిన విలాస్ భోంగాడె యువ దళిత క్రియాశీలి. తన చేతల ద్వారానే తాను చెప్పదలుచుకునేది చెప్పే ఉద్యమకారుడు.

సరిగ్గా 30 సంవత్సరాల క్రితం థానేలో సమాజ్‌వాది జనపరిషత్ ప్రారంభ సమావేశంలో వీరందరూ నాకు తటస్థించారు. అదే వారితో నా మొదటి పరిచయం. అంతేకాదు శక్త్యుత్సాహాలు పరిపూర్ణంగా ఉన్న మహారాష్ట్ర ప్రజా జీవితంతో కూడా నాకు అదే మొదటి పరిచయం ఆదర్శవాదం, ప్రగతిశీల భావజాలం, భావచైతన్యం, క్రమశిక్షణ సమ్మిళితమైన ఈ యువ రాజకీయ క్రియాశీలురులో ఏదో ఒక ప్రత్యేకత ఉన్నది, సందేహం లేదు. నాకు సుపరిచితమైన ఉత్తర భారతావని సామాజిక రాజకీయ క్రియాశీల ప్రపంచానికి ఇది పూర్తిగా భిన్నమైనది. వ్యక్తిత్వాలలోను, ప్రతిభా పాటవాల వ్యక్తీకరణలోను విలక్షణులు అయిన ఈ మరాఠీ క్రియాశీలురులో అనేక సామ్యాలు కనిపించాయి. ఏ సంస్థ నుంచి వీరు ప్రభవించారు అని ఆశ్చర్యం కలిగింది. తెలుసుకోవాలన్న ఆసక్తి జనించింది ఎవరో ఒకరు 'సేవాదళ్' అని అన్నారు. అవును వీరంతా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ సంస్థకు చెందినవారే.

రాష్ట్ర సేవాదళ్ (ఆర్ఎస్‌డి లేదా సేవాదళ్)ను 1941లో సోషలిస్టులు స్థాపించారు. అప్పటికివారు ఇంకా భారత జాతీయ కాంగ్రెస్‌లో అంతర్భాగంగా ఉన్నారు. జాతీయవాదం, సామ్యవాదం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, హేతువాదంకు నిబద్ధమైన ఒక యువజన స్వచ్ఛంద సంస్థే రాష్ట్ర సేవాదళ్. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు పోటీగా సేవాదళ్ ఏమీ ఏర్పడలేదు (ఆరెస్సెస్‌కు అప్పట్లో అంతగా రాజకీయ ప్రాధాన్యం లేదని మరి చెప్పనవసరం లేదు). సంఘ్, సేవాదళ్ మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. అయినా రెండిటి మధ్య ఒక సామాన్యాంశం ఉన్నది.. రోజూ 'శాఖ' సమావేశాల ద్వారా బాలలు, నవ యవ్వన యువకులను సంఘటితం చేయడం ఈ రెండు సంస్థల ప్రధాన కార్యకలాపంగా ఉండేది. ఈ దైనందిన సమావేశాలలో వారు ఆటలు ఆడేవారు, వ్యాయామం చేసేవారు, సాంస్కృతిక కార్యకలాపాలలో పాల్గొనేవారు, సైద్ధాంతిక చర్చలు జరిపేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆర్ఎస్‌డి కాంగ్రెస్ నుంచి నిష్క్రమించింది. సోషలిస్టు పార్టీలకు, ఏ ఒక్క సోషలిస్టు పార్టీకి అనుబంధ సంస్థ కాకుండా వాటితో సన్నిహితంగా పనిచేసేది. సేవాదళ్ అస్తిత్వ మొదటి దశాబ్దంలో దానికి చైతన్యశీల, స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందించిన ధీమంతుడు, దీక్షాదక్షుడు పాండురంగ సదాశివ్ సానే (1899%–%1950). సానే గురూజీగా మహారాష్ట్రలో ప్రతి ఒక్కరికీ గౌరవనీయుడు. తొలుత ప్రస్తావించిన థానే సమావేశంలో నేను విన్న పాట %–%ఖరా తో ఏక్చి ధర్మ/ జగాల ప్రేమ్ అర్పావె%–% సానే గురూజీ విరచితమే. ఆ పాట పాడిన సంజీవ్ సానే పేరు గురూజీ గౌరవార్థం పెట్టిందే.

సానే గురూజీని ఏమనాలి? ఒక సోషలిస్టు నాయకుడు అనవచ్చునా? కేవలం అలా భావించడం ఆయన్ని గౌరవించడం కాబోదని అనుకుంటున్నాను. ఆయన ఒక అజ్ఞాత కార్యకర్త, ఒక నిరుపమాన నిర్మాణదక్షుడు, ఒక నిర్భీక నిరసనకారుడు. ఎటువంటి అన్యాయాన్ని సహించలేని సానే గురూజీ ఒక గాంధేయవాది, ఒక జాతీయవాది, ఒక సామ్యవాది, అదే సమయంలో ఆయన ఒక ఋషితుల్యుడు. ఆయన ఉద్రేకపూరిత ప్రసంగాలు, ఉత్తేజకర రచనలు మహారాష్ట్ర యువజన ప్రపంచాన్ని చైతన్యపరిచాయి. ముఖ్యంగా ఆయన తన మాతృమూర్తి గురించి రాసిన 'ష్యాంచీ ఆయీ' మహారాష్ట్రలో అనేక తరాల వారి మనస్సులపై చెరగని ముద్ర వేసింది. ఆయన 'భారతీయ సంస్కృతి' మన చిరంతన సంస్కృతిపై ఒక కొత్త అవగాహనను కల్పించింది. మూఢ నమ్మకాలు, మత మౌఢ్యాన్ని ఆయన నిర్ద్వంద్వంగా ఖండించేవారు. తెగ, విశ్వాసం, కులం, జెండర్ ప్రాతిపదికన ఎవరి పట్ల వివక్ష చూపని అద్వైత దర్శనం ఆయనకు స్ఫూర్తి. మరో 82 ఇతర సంస్థలతో కలిసి ఆర్ఎస్‌డి, ప్రస్తుత అధ్యక్షుడు నితిన్ వైద్య నేతృత్వంలో ఒక ఏడాది కాలంగా నిర్వహిస్తున్న 'సానే గురూజీ 125వ జయంత్యుత్సవాలు ఇటీవలే ముగిసాయి. మహారాష్ట్ర ప్రగతిశీల రాజకీయాలలో సేవాదళ్ అడుగు జాడలను గత మూడు దశాబ్దాలుగా నేను గమనిస్తూ వస్తున్నాను. అది అనేక సంస్థలకు స్ఫూర్తిగా నిలిచింది. ఛాత్ర భారతి, సమాజ్‌వాది మహిళా సభ, ముస్లిం సత్యశోధక్ సమాజ్, సమాజ్‌వాది అధ్యాపక్ సభతో పాటు భారతీయ భాషల మధ్య ఒక మేధో అనుబంధాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన అంతర్ భారతి, నిర్మాణాత్మక కార్యకలాపాలకు ఏర్పడ్డ సేవాపథక్, ఎస్ఎమ్ జోషి సోషలిస్ట్ ఫౌండేషన్, సానే గురూజీ మెమోరియల్ ట్రస్ట్ మొదలైనవి సానే గురూజీ స్ఫూర్తిదాయక వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నాయి.

మహారాష్ట్రలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అందరూ రాష్ట్ర సేవాదళ్‌తో సంబంధమున్నవారే కావడం గమనార్హం. రాజకీయ నాయకులు ఎస్ఎమ్ జోషీ, మృణాల్ గోరే, మధు దండావతే, బాపు కల్డాటెబీ సామాజిక క్రియాశీలురు సుధా వర్దె, ప్రమీలా దండావతే, నరేంద్ర దభోల్కర్, హమీద్ దల్వాయి, బాబా అధావ్, మేధా పాట్కర్‌బీ సినీనాటక రంగాలకు చెందిన శ్రీరామ్ లాగూ, నీలూ ఫూలే, స్మితా పాటిల్‌బీ మేధావులు ఆచార్య జావదేకర్, గణేష్ దేవి మొదలైనవారు విశేషంగా ఎన్నదగినవారు.

రాష్ట్ర సేవాదళ్‌కు తన అస్తిత్వ మొదటి రెండు దశాబ్దాలలో ఉన్న శక్తి సామర్థ్యాలు ఇప్పుడు లేవు. అయితే మన రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాన్ని సంరక్షించుకునేందుకు తప్పనిసరి అయిన విశాల దృక్పథంతో కూడిన ప్రయోజనకర రాజకీయాలకు ఒక విశిష్ట నమూనాను ఆ సంస్థ సమకూరుస్తుంది. ఒకటి మాత్రం స్పష్టం: మన గణతంత్రరాజ్య వ్యవస్థ కూల్చివేతకు ప్రస్తుతం జరుగుతున్న ప్రయత్నాలను ఎన్నికలలో బీజేపీకి గట్టి పోటీ నివ్వడం ద్వారా మాత్రమే ఎదుర్కోలేము, నిరోధించలేము. దేశ పౌరులను ప్రగతిశీల రాజకీయ విద్యావంతులుగా చేయడం, యువ తరాల వారిలో రాజ్యాంగ విలువలను పాదుకొల్పడం, సమస్యలపై సృజనాత్మకంగా ఆలోచించడం, వాటి పరిష్కారాలకు కొత్త ఆలోచనలతో ఎజెండాలు రూపొందించుకోవడం, నవ భావాలతో పని చేసే రాజకీయ కార్యకర్తలు, నాయకులను సుశిక్షణతో తయారు చేసుకోవడం భారత్‌గా ఊహించుకున్న సమాజాన్ని పునఃసృష్టించుకోవడం లక్ష్యాలుగా కల విశాల దృక్పథంతో కూడిన ప్రయోజనకర రాజకీయాలు ఈనాడు మనకు అవసరం.

## పాక్ జాతిపిత జిన్నాను తాకిన మన్మోహన్ షాట్..!

మన్మోహన్ సింగ్ చిన్నప్పుడు పాక్ జాతిపిత మహమ్మద్ అలీ జిన్నాతో ఓ సరదా ఘటన చోటుచేసుకొంది.

ఇంటర్నెట్‌డెస్క్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కేవలం ఆర్థికవేత్తే కాదు.. హాకీ ప్రియుడు కూడా. దీనికి పాక్ జాతిపిత జిన్నానే సాక్ష్యం. ఈవిషయాన్ని ఓ సందర్భంలో స్వయంగా మన్మోహనే చెప్పారు. ఒకప్పుడు భారత్‌లో క్రికెట్ కంటే హాకీ అంటేనే క్రేజ్ ఎక్కువ. అవిభాజ్య భారత్‌లోని పంజాబ్‌లో మన్మోహన్ సింగ్ జన్మించారు. ప్రస్తుతం ఆ ప్రాంతం పాకిస్థాన్‌లో ఉంది. 1945లో ఆయనకు 13 ఏళ్లు. ఓ రోజు లాహోర్ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో మన్మోహన్ తన మిత్రులతో కలిసి హాకీ ఆడుతున్నారు. ఆ గ్రౌండ్ పక్కనే ఓ పెద్దాయన వీరి ఆటను వీక్షిస్తున్నారు. ఇంతలో మన్మోహన్ గోల్ పోస్టులోకి కొట్టిన బంతి నేరుగా వెళ్లి ఆ పెద్దాయన తలను తాకింది. ఏం జరిగిందో కొద్దిసేపు ఆయనకు కూడా అర్థం కాలేదు. ఆ పెద్ద మనిషి ఎవరో కాదు. ముస్లిం లీగ్ అగ్రనేత మహమ్మద్ అలీజిన్నా. కళాశాల పొరుగునే ఆయన ఇల్లు ఉంది. ఆడుతోంది చిన్న పిల్లలు కావడంతో జిన్నా కూడా నవ్వి ఊరుకొన్నారు.



### 'ప్రధాని చెబితే ప్రజలు వింటారు': మన్మోహన్‌ను ఒబామా ప్రశంసించిన వేళ

ఈ సరదా సంఘటనను కొన్నేళ్లక్రితం కర్ణాటకలో ఎన్నికల ప్రచారం వేళ.. బెంగళూరులో స్వయంగా మన్మోహన్ సింగ్ కొందరు విలేకర్లకు వెల్లడించారు. ఈసందర్భంగా సరదాగా స్పందిస్తూ.. ప్రస్తుత రాజకీయ నాయకుల కంటే ముందే మీరు జిన్నాపై దాడి చేశారా అని ప్రశ్నించగా.. మన్మోహన్ తనదైన శైలిలో నవ్వేశారు. అంతకుముందే అలీఘఢ్ ముస్లిం లీగ్ విశ్వవిద్యాలయంలో జిన్నా చిత్రపటంపై వివాదం మొదలైంది.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి



మొదటిపేజీ తరువాయి

భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరపున, దేశ ప్రజల తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది.

92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# మన్మోహన్ సింగ్ అవినీతి వ్యతిరేకి.. ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ చూపారు: అన్నాహజారే

ముంబయి: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే సంతాపం తెలిపారు. ఆయన ఎప్పుడూ సామాజిక సంక్షేమం, దేశాభ్యున్నతికే ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామంలో పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. 'పుట్టినవారు మరణిస్తారు. కానీ, వారి జ్ఞాపకాలు, వారసత్వం మాత్రం నిలిచిపోతాయి. మన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు' అని అన్నారు.

తాను 2010 తొలినాళ్లలో అవినీతి వ్యతిరేక ఉద్యమం చేపట్టినప్పటి విషయాలను ఈ సందర్భంగా అన్నాహజారే గుర్తు చేసుకున్నారు. ఆయన తనను చర్చలకు ఆహ్వానించారని, త్వరతగతిన నిర్ణయాలు తీసుకునేవారని తెలిపారు. అవినీతిని వ్యతిరేకించిన మన్మోహన్ సింగ్ లోక్‌పాల్, లోకాయుక్త చట్టానికి సంబంధించి తక్షణ



నిర్ణయాలు తీసుకున్నారని, నిత్యం దేశం గురించి, దేశ ప్రజలకు ఇంకా ఏం చేయాలనే ఆలోచించేవారని తెలిపారు. మన్మోహన్ భౌతికంగా దూరమైనా.. ఆయన ప్రజల జ్ఞాపకాల్లో ఎప్పటికీ నిలిచిపోతారని తెలిపారు.

## అర్ధరాత్రి వచ్చిన ఫోన్‌కాల్.. రాజకీయ నాయకుడిని చేసింది

ఇంటర్నెట్‌డెస్క్: యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్ అనగానే మన్మోహన్ సింగ్ గుర్తుకొస్తారు. అయితే.. "నేను యాక్సిడెంటల్ ప్రధాన మంత్రినే కాదు.. యాక్సిడెంటల్ ఆర్థికశాఖ మంత్రిని కూడా" అని ఓ సందర్భంలో ఆయనే చెప్పుకొచ్చారు. తాను రాజకీయాల్లోకి వస్తానని మన్మోహన్ ఎప్పుడూ ఊహించలేదు. అర్ధరాత్రి సమయంలో వచ్చిన ఓ ఫోన్‌కాల్ తనను రాజకీయనాయకుడిని చేస్తుందనిగానీ, భారత ఆర్థిక వ్యవస్థను, తన కెరీర్‌ను సమూలంగా మార్చేస్తుందనిగానీ అప్పుడు ఆయనకు తెలియదు.

1991లో పీవీ నరసింహారావు ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన సమయానికి దేశం దివాలా అంచున ఉంది. రాజకీయ సంక్షోభం తారస్థాయికి చేరుకుంది. సోవియట్ యూనియన్ పతనంతో కేవలం భారత్ మాత్రమే కాదు.. యావత్ ప్రపంచం సంక్షోభం దిశగా అడుగులు వేస్తున్న సమయమది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ హోదాలో నెదర్లాండ్స్‌లో నిర్వహించిన ఓ సదస్సుకు వెళ్లిన మన్మోహన్‌సింగ్.. పర్యటన ముగించుకొని తిరిగి వచ్చారు. ఇంట్లో నిద్రిస్తుండగా.. ప్రధాని ముఖ్యకార్యదర్శిగా పని చేస్తున్న పీసీ అలెగ్జాండర్ నుంచి అర్ధరాత్రి సమయంలో ఊహించని ఫోన్ కాల్ వచ్చింది. ఆర్థిక శాఖ మంత్రిగా ఆయన్ని కేంద్ర కేబినెట్‌లోకి తీసుకోబోతున్నట్లు దాని సారాంశం. పనులన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఆ క్రెడిట్ అందరూ

# మన్మోహన్ లోటుగా భావించిన అంశమదే..!

ప్రధానిగా మన్మోహన్ సింగ్ తన చివరి ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో చాలా ధైర్యంగా తన పాలనలో లోటును కూడా చెప్పారు.

ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఆర్థికంగా దేశాన్ని పరుగులు పెట్టించినా.. ఆయన్ను బాధిపెట్టిన అంశాలూ ఉన్నాయి. ఆయన 2004 నుంచి 2014 వరకు దేశాన్ని నడిపించారు. 2014లో ప్రధాని హోదాలో చివరి ప్రెస్‌మీట్‌లో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.. ఓ విలేకరి మీకు ఎదురైన అత్యుత్తమ, ఆవేదనాభరిత అంశాలేమిటని ప్రశ్నించారు.

"ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి నాకు కొంత సమయం కావాలి. ఇక అమెరికాతో పౌర అణు ఒప్పందం చేసుకోవడం నా జీవితంలో బెస్ట్ అంశం. మన దేశంపై అణు వివక్షతతో ఆర్థిక, సాంకేతిక, సామాజిక పురోగతులు జరగకుండా ఏర్పడిన అడ్డుంకులు దీంతో తొలగిపోయాయి" అని మన్మోహన్‌సింగ్ పేర్కొన్నారు. మన్మోహన్–జార్జి డబ్ల్యూ బుష్ నేతృత్వంలో భారత్–అమెరికా ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇందుకోసం కొన్ని నెలలపాటు ఇరు దేశాలు చర్చలు జరిపాయి. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ కూడా దీనికి ఆమోదముద్ర వేసింది. న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్ కూడా పౌర అణు వ్యాపారం కోసం భారత్‌కు మినహాయింపు ఇచ్చింది.

ఆ విషయంలో పశ్చాత్తాపం..

ఇక తాను పశ్చాత్తాప పడుతున్న అంశాలనూ మన్మోహన్ పేర్కొన్నారు. "నన్ను క్షమించండి. ఈ విషయంపై మాట్లాడాల్సి వస్తుందని అనుకోలేదు. కానీ, కచ్చితంగా వైద్య, ఆరోగ్య రంగం, స్త్రీ, శిశు ఆరోగ్య సంరక్షణకు చాలా చేద్దామని అనుకున్నాను. ఈ క్రమంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమం మొదలుపెట్టి చాలా ఫలితాలు సాధించాం. కానీ, మరింత చేయాల్సింది ఉంది" అని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు 2005లో నేషనల్ రూరల్ హెల్త్ మిషన్‌ను యూపీఏ ప్రభుత్వం ప్రారంభించింది.



10 ఏళ్ల కాలంలో రాజీనామా చేయాలని ఎప్పుడైనా అనిపించిందా..? అని మరో విలేకరి ప్రశ్నించారు. దీనికి మన్మోహన్ స్పందిస్తూ.. "ఎప్పుడూ అనిపించలేదు. నా పనిలో నేను ఎంజాయ్ చేశాను. సంపూర్ణ నిజాయతీతో బాధ్యతలు నిర్వహించాను" అని నాడు పేర్కొన్నారు. మన్మోహన్ సర్కారు గ్రామీణ పేదలకు ఏడాదికి 100 రోజుల పనికి గ్యారెంటీ కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. వివిధ పథకాల కింద నగదు సాయాన్ని ఆధార్ అనుసంధానమైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేసే (డీబీటీ) ప్రక్రియను ప్రారంభించింది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపతాస్త్రంలాంటి

# కొరడా దెబ్బలు భరించి.. మొక్కు చెల్లించుకున్న అన్నామలై

తమిళనాడు ప్రభుత్వాన్ని గద్దె దింపాలని లక్ష్యంగా పెట్టుకున్న అన్నామలై నేడు కొరడా దెబ్బలు భరించి మొక్కు చెల్లించుకున్నారు.

కోయంబత్తూర్: తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నాయూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన దుమారం రేపుతోంది. దీంతో అధికార డీఎంకేపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై ఆరు కొరడా దెబ్బలు భరించి.. మురుగన్‌కు మొక్కు చెల్లించుకున్నారు.

గురువారం అన్నామలై మీడియాతో మాట్లాడుతూ.. డీఎంకే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "డీఎంకే ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు నేను పాదరక్షలు ధరించను. చెప్పులు లేకుండానే నడుస్తా. ఎన్నికల్లో విజయం సాధించడానికి డబ్బులు ఎరగా చూపం. రూపాయి కూడా పంచకుండా ఎన్నికలకు వెళ్తాం. ఎన్నికల్లో విజయం సాధించేంతవరకు చెప్పులు ధరించను" అని అన్నామలై అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో చెడు అంతమైపోవాలని కోరుతూ కోయంబత్తూరులోని తన నివాసంలో ఆరు కొరడా దెబ్బలు కొట్టుకొని... మురుగన్‌కు మొక్కు చెల్లించుకుంటానని అన్నారు. రాష్ట్రంలోని ఆరు మురుగన్ క్షేత్రాలను దర్శించుకునేందుకు 48 గంటలపాటు ఉపవాస దీక్ష చేపడతానన్నారు. ఆ మాట ప్రకారమే శుక్రవారం కోయంబత్తూర్‌లోని తన ఇంటి వద్ద భాజపా మద్దతుదారులు, మీడియా సమక్షంలో మొక్కు చెల్లించుకున్నారు.

ఆ సమయంలో అక్కడ ఉన్న భాజపా కార్యకర్తలు ప్లకార్డులు ప్రదర్శించారు. లైంగిక వేధింపుల ఘటనను ఖండిస్తూ నిందితుడిని ఉరితీయాలని డిమాండ్ చేస్తూ.. స్టాలిన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈసందర్భంగా అన్నామలై మీడియాతో మాట్లాడుతూ.. "కొరడా దెబ్బలు భరించడం మన సంస్కృతిలో భాగమే. ఇది ఎవరికీ వ్యతిరేకం కాదు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయానికి మాత్రమే



వ్యతిరేకం. అన్నా యూనివర్శిటీలో వెలుగుచూసిన ఘటనపై చర్యలు తీసుకోవాలన్నదే మా లక్ష్యం. గతంలో ఎంతోమంది ఈ ప్రక్రియను అనుసరించారు. దేవుడికి మనల్ని మనం సమర్పించుకునే విధానమే ఇది" అని తన చర్యను సమర్థించుకున్నారు.

# కోరుట్ల లో ఘనంగా జరిగిన అయ్యప్ప జాతర

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతి నిధి**

కోరుట్ల నియోజకవర్గం కోరుట్ల అయ్యప్ప జాతర ఈరోజు ఈరోజు ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది. దాదాపు 50 వేల మంది పైగా భక్తులు అయ్యప్ప స్వామి దర్శనం చేసుకున్నారు.ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసి పోయింది.భక్తులు భజనలతో భక్తి పరవశంలో మునిగినారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక గౌరవ సభ్యులైనటువంటి చిదురాల నారాయణస్వామి,అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గడ్డం మధు,తోటరాజు,





నిమిషకవి నాగరాజు, చలిగంటి వినోద్, ఆలయ శాశ్వత సభ్యులు మరియుతదితరులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారు, జువాడి కృష్ణారావు గారు, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారు, అన్నం లావణ్య అనిల్ దంపతులు పాల్గొన్నారు.

## నెహ్రూ కేంద్రం ఆధ్వర్యంలో ఆటల పోటీలు...

## క్రీడాకారులకు ఆహ్వానం...

**– చైతన్య ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు కర్రె నాని..**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, డిసెంబర్ 27.**




వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో స్కూల్ గ్రౌండ్ లో నెహ్రూ యువ కేంద్రం, యువ చైతన్య ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 29 తేదీన ఆదివారం రోజున( కబడ్డీ, షెటిల్, రన్నింగ్, వాలీబాల్,) పోటీలు నిర్వహించడం జరుగుతుందని,వాలీబాల్, కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి నాలుగు వేల రూపాయల క్రీడా సామాగ్రిని, సెకండ్ విన్నర్ కి ట్రోఫీ మెడల్స్ అందించడం జరుగుతుందని,ఆసక్తి గల యువజన సంఘాలు, క్రీడాకారులు,యూత్ అధ్యక్షుడు కర్రె నాని (9989139012,), రాము (8374356349), అనిల్ (8179064485) నంబర్లలో సంప్రదించగలరని, గెలుపొందిన జట్లు జిల్లాస్థాయిలో పాల్గొనడం జరుగుతుందని, యూత్ అధ్యక్షులు కర్రె నాని ప్రకటనలో తెలిపారు.

## ఆర్థిక అభివృద్ధి సృష్టికర్త మన్మోహన్ సింగ్...

**– మానవతావాది...**
**– సీనియర్ న్యాయవాది చౌడమల్ల వీరస్వామి...**

**కరపత్రం శంకర పట్నం డిసెంబర్ 27**




భారత్ ఆర్థిక అభివృద్ధి సృష్టికర్త దివంగత భారత మాజీ ప్రధాని మానవతావాది మన్మోహన్ సింగ్ అని సీనియర్ న్యాయవాది మాజీ సర్పంచ్ చౌడమల్ల వీరస్వామి అన్నారు. శుక్రవారం కార్యాలయంలో మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. దేశ రిజర్వ్ బ్యాంక్, ఆర్బిఐ గవర్నర్గా దేశ ఆర్థిక శాఖ మంత్రిగా, దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన అనేక సంస్కరణలు వాటి ఫలితాలే యావత్ భారతదేశం, ప్రపంచ దేశాలతో పోటీపడుతూ ఆర్థిక అభివృద్ధిలో ముందంజలో ఉందని, ఆర్థిక అభివృద్ధి సంస్కరణల సృష్టికర్త డిసెంబర్ 26న ఢిల్లీలోని ఎయిమ్స్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి 92 సంవత్సరాల మన్మోహన్ సింగ్ , తన మేధస్సుతో దేశానికి ఎనలేని సేవలు అందించారని, మన్మోహన్ సింగ్ ఆత్మ శాంతి చేకూరాలని, మన్మోహన్ సింగ్ సేవలను వీరస్వామి కొనియాడారు.

# రైతుల కష్టాలు పట్టని విద్యుత్ శాఖ ఉద్యోగులు...

**– ఎన్ని విన్నపాలు చేసిన నిర్లక్ష్యంగా...**
**– ట్రాన్స్ ఫార్మర్ ఫీజులు దగ్ధం... ఆందోళనలో రైతులు...**

**కరపత్రం: శంకరపట్నం డిసెంబర్ 27**

రైతుల కష్టాలను పట్టించుకోని విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది. సిబ్బంది నిర్లక్ష్యంతో ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఉన్న ఫీజులు షార్ట్ సర్క్యూట్ తో దద్దమైన ఘటన జరిగిందని అంబాలాపూర్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో శంకరపట్నం మండలం అంబాలాపూర్ గ్రామంలో గల ఎస్ఎస్ 2 ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఉన్న ఫీజుల లో సార్ సర్కిల్




ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఉద్యోగులకు విన్నవించడంతో, మరమ్మతు చేయుటకు సామాను కొనుగోలు చేసేందుకు, డబ్బులు కావాలంటే వేల రూపాయలను రైతులను జమ చేసి విద్యుత్ శాఖ ఉద్యోగి చెల్లించామని, విద్యుత్ శాఖ ఉద్యోగి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో, శుక్రవారం ఉదయం అంబాల పూర్ శివారులోని ట్రాన్స్ ఫార్మర్, ఎస్ఎస్ 2 వద్ద షార్ట్ సర్క్యూట్ అయి ఫీజులు ఫీజుల డబ్బా పూర్తిగా మంటల్లో కాలి బూడిద అయ్యాయని, విద్యుత్ శాఖ సిబ్బందికి తెలిపిన పట్టించుకోకపోవడంతో, తమ వరి పొలాలు నాటు ఆలస్యం అవుతుందని, వేసిన వరి పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందిపై శాఖ పరంగా చర్యలు తీసుకొని, ట్రాన్స్ ఫార్మర్ ను మరమ్మతు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సమీప రైతులు తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కరపత్రం రామగిరి ప్రతినిధి డిసెంబర్ 27**



పెద్దపెల్లి జిల్లా రామగిరి మండల భోజన కార్మికుల మండల మహాసభ నిర్వహించడం జరిగింది ఈ మహాసభ బొల్లపల్లి రజిత గారి అధ్యక్షతన జరిగినది నూతన మండల కమిటీ ఎన్నిక జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ గారు నిర్వహించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యపై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులను వెట్టిచాకిరి చేయిస్తున్నాయని అరకురా మెస్ బిల్లులు పెంచుతూ రెండు కూరలు వండాలని మార్కెట్లో ఏడు రూపాయలు 8 రూపాయలు కోడి గుడ్డు ఉంటే ఐదు రూపాయలు ఇస్తూ పెట్టాలని అధికారులు కార్మికులను వేధిస్తున్నారని మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తూ కోడిగుడ్లను నిత్యవసర వస్తువులను మొత్తం అంగన్వాడికి ఎలాగైతే సరఫరా చేస్తారో సరఫరా చేయని యెడల సంక్రాంతి తర్వాత సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు రామగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి లక్ష్మణ్ మండల అధ్యక్షురాలు రజిత ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు మా రామగిరి మండలం సిద్ధంగా ఉన్నామని తెలిపారు
అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విజయ, కొత్తపల్లి సుజాత, సిద్ధ శైలజ, ముత్తెర వేణి సంజన, సునీత పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.

**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి, డిసెంబర్ 27.**

మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సంస్కరణల సారథి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం ఆయనకు శాస్త్రీయ చౌరస్తా వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పలువురు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కౌన్సిలర్ యమ రాజయ్య, కోఆప్షన్ మార్గం గంగాధర్, మాధవరెడ్డి, ఎండి అవేజ్, పెంట ప్రణయ్, పుల్లూరు వెంకటేష్, పూదారి నర్సాగౌడ్, పొట్ట రాజేశ్వర్, షేక్ మహ్మద్, జాకీర్ ,సుంకే ప్రసాద్, షకీల్, వకీల్, మహేందర్, ఆజాద్, దోమకొండ రమేష్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడు, పుల్ల రాజా గౌడ్ శంకర్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అలివేలి రాజు...

**కరపత్రం :శంకరా పట్నం డిసెంబర్ 27**

అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి, కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, గద్దపాక గ్రామానికి చెందిన అలివే రాజు నియామకమయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడారు. డిసెంబర్ 23 24 25 తేదీలలో సిద్దిపేట గ్రామంలో ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరిగిందని, ఈ మహాసభల్లో ఒక సంవత్సరానికి ఏబీవీపీ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని నియామకం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గంలో తనకు, తన సేవలను గుర్తించి ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి నియామకం చేసినట్లు పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు, తోటి సహచర నాయకులకు, రాజు కృతజ్ఞతలు తెలిపి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సమస్యపై ఏబీవీపీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం



కోసం మరింత ముందుకు సాగుతూ పోరాటం చేయుటకు తాను అహర్నిశలు కృషి చేస్తానని, విశ్వవిద్యాలయాల్లో గురుకులాల్లో ఇతర విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే తనకు ఏబీవీపీ నాయకులు అండ దండగ నిలవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి రాజు చేశారు. శంకరపట్నం మండల నాయకుల హర్షం గద్దపాక గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు సీనియర్ ఏబీవీపీ కార్యకర్త, విద్యార్థుల హక్కుల పోరాటయోధుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి అలివేలు రాజు ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకం అయినందుకు రాజుకు శుభాకాంక్షలు తెలిపి శంకరపట్నం మండల బిజెపి నాయకులు యువమోర్చా నాయకులు హర్షం వ్యక్తం చేసి రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, ఉపాధ్యక్షులు కొయ్యడ అశోక్ యాదవ్, నాయకులు శ్రీనివాస్ ,నగేష్, రాజు, జైపాల్, శ్రీకాంత్, తో పాటు తదితరులు ఉన్నారు.

# అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు

**కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డా: వీరారెడ్డి**

**కరపత్రం రామగిరి ప్రతినిధి డిసెంబర్ 27.**

దేశంలోని అతి పెద్ద బొగ్గు గనుల సంస్థ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డాక్టర్ : బి.వీరారెడ్డి శుక్రవారం అడ్రియాల గనిలో పర్యటించారు. తెలంగాణ ప్రాంతం సూర్యాపేట జిల్లాకు చెందిన డాక్టర్ బి.వీరారెడ్డి సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసి,కోలిండియా సంస్థ టెక్నికల్ డైరెక్టర్ గా పనిచేసి 31.8.2024న పదవీ విరమణ పొందారు. బొగ్గు గనులలో అపార అనుభవం కలిగిన వీరారెడ్డి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గత నెలలో టెక్నికల్ అడ్వైజర్ గా నియమించారు. ఈ క్రమంలో దేశంలోనే అతి పెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గని నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వీరారెడ్డి ఈ ప్రాంతానికి పర్యటనకు రావడం జరిగింది. అడ్రియాల గనిలో జీ.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె యాదయ్య, ఎస్ ఓ టు జీఎం గుంజపడుగు రఘుపతి, మేనేజర్ కొడం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పీ. రఘురాం,సీనియర్ పీఓ లట్టి రవిచంద్రలు, ఇతర అధికారులు ఈయనకు ఘన స్వాగతం పలికారు.

**గనికి బంగారు భవిష్యత్ : వీరారెడ్డి**




దేశంలోనే అతిపెద్ద గనిగా పేరుందిన అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ బి. వీరారెడ్డి అన్నారు. దేశంలో ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు ఉత్పత్తి తగ్గుతున్న దృష్ట్యా, భూగర్భగనులపై దృష్టి సారించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. 600 మీటర్ల లోతు నుండి 800 మీటర్ల లోతులో ఉన్న బొగ్గు తీయాలంటే ఇక అడ్రియాల లాంటి ఎన్నో లాంగ్ వాల్ గనులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గనిలో నాలుగు సీమ్ లు, 12 ప్యానల్స్ ఉన్నాయని, సుమారు 555 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతము అత్యధిక లాంగ్ వాల్ టెక్నాలజీ ద్వారా బొగ్గు తొలగిస్తున్నారు అన్నారు ఎన్ని అష్ట కష్టాలు వచ్చినా అధికారులు,సూపర్వైజర్లు, కార్మికులు కలిసి ఈ గనిలో బొగ్గు ఉత్పత్తి సాధించడం వారి పట్టుదలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో రోడ్డు హెడర్స్ కంటిన్యూస్ మైనర్స్ వంటి యంత్రాలు ఈ గనిలో ప్రవేశపెడుతున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగులకు కష్టాలు తగ్గాలని ఉద్దేశంతో మ్యాన్ వైన్డింగ్ ఏయిర్ షాఫ్ట్ ను నిర్మించబోతున్నారన్నారు. అడ్రియాల గానే అభివృద్ధికి ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతానికి విచ్చేసిన బి. వీరారెడ్డిని రామగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పీవీరావు,కాపర్తి వెంకటేష్,జ్యోతుల ప్రవీణ్,చిలుక సురేష్,సూత్రం శ్రీధర్ లు సెంటినరీ కాలనీ సింగరేణి గెస్ట్ హౌస్ లో ఘనంగా శాలువాతో సన్మానించారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
శనివారం డిసెంబర్ 28 2024

# తెలంగాణ ఉద్యమకారుడు,మంత్రి పొన్నం ప్రభాకర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి..

**– తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గౌరవ సలహాదారు ఆనంద్..**





**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 27**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం, తన ప్రాణాలనే ప్రాణంగా పెట్టి పార్లమెంటులో పెప్పర్ స్ప్రే ప్రయోగాన్ని ఎదుర్కొన్న, నాటి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఫోరం చైర్మన్, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో ఢిల్లీలో ముందుండి కొట్లాడిన నేటి తెలంగాణ రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ముఖ్య సలహాదారు ఓరుగంటి ఆనంద్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టఫ్ కార్యాలయంలో ఉద్యమకారుల ఫోరమ్ చేర్మెన్ కనకం కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర ఆలోచన, వేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ముఖ్య సలహాదారు ఓరుగంటి ఆనంద్ హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉన్నాడు కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి అనేక మైనటువంటి ఉద్యమకారులు రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు నాయకత్వం వహించిన చరిత్ర ఈ కరీంనగర్ బిడ్డలకు ఉన్నది నాడు కేసీఆర్ , మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో ఢిల్లీ స్థాయిలో ఉద్యమం నిర్మించిన గొప్ప ఉద్యమకారుడు మంత్రి పొన్నం ప్రభాకర్ జీవిత చరిత్రను, ఉద్యమ స్ఫూర్తిని, భవిష్యత్ తరాలకు అందించే లక్ష్యంతో తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర అనే ఆలోచన వేదిక ఈరోజు ఏర్పాటు చేయడం జరిగిందని, పుస్తక సమాలోచనలు జరపడం ఈ కార్యక్రమానికి రచయితలు, మేధావులు ,ఉద్యమకారులు హాజరై సలహాలు, ఇవ్వడం ఒక మంచి పరిమాణంగా భావిస్తున్నామని, ఒక కచ్చితమైనటువంటి తెలంగాణ ఉద్యమకారుల నేపథ్యాన్ని తెలిపే బుక్కును రూపొందించబోతున్నామని, వివిధ మండలాల్లో ఉన్నటువంటి ఉద్యమకారులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కనకం కుమారస్వామి, రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు పడిగెల రవీందర్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గం అధ్యక్షులు ఎడ్ల జోగి రెడ్డి ,రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్న, రచయితలు నూనె రాజేశం ,రాజేశ్వరి, సమ్మయ్య, రామయ్య, వైరాగ్యం, ప్రభాకర్, గాజోజు నాగభూషణం ,మంద భాస్కర్ ,మేకల మాధవి, భోగి పద్మ, కారుపాకల మున్న, తాటిపల్లి శంకర్, మొగిలి ,సంజు ,అంకుష్, గుణమల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి పాత్రికేయుల సభ్యత్వ నమోదు



**కరపత్రం రామగిరి ప్రతినిధి డిసెంబర్ 27**

ఐ.జే.యూ అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల (టియుడబ్ల్యూజె యు) సమావేశం సెంటినరీ కాలనీలో శుక్రవారం జరిగింది.రామగిరి మండలం పాత్రికేయుల సమావేశంలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. ఇకనుండి జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బుర్ర తిరుపతి గౌడ్, పీవీ రావు, పొన్నం శ్రీనివాస్ గౌడ్, పెరవేన రవీందర్ యాదవ్, నల్లూరీ లింగయ్య, జ్యోతుల ప్రవీణ్, ఊట్ల తిరుపతి రెడ్డి, చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, నంసాని సందీప్ యాదవ్, చింతం కిరణ్ కుమార్, సూత్రం శ్రీధర్, చిలుక సురేష్, పోలు మధుకర్, బర్ల వెంకటేష్, కాపార్తి అభిలాష్, ఏకు రవీంద్ర, దాసరి భరత్, సిద్ధం ప్రదీప్, మల్యాల రమేష్ పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు జిపి కార్మికుల సమ్మె




**కరపత్రం రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 27.**

గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు ఆరు నెలల కాలం నుండి జీతాలు సరిగా అందక మరియు ఇతర డిమాండ్లపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రెండు రోజుల టోకెన్ సమ్మె అనగా 27, 28 తేదీలలో సమ్మె చేయుటకు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కన్నూరి రామచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో సమ్మె లో పాల్గొనడం జరిగింది, అలాగే మన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించినందున వారికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ తరపున ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రామగిరి మండల శాఖ అధ్యక్షులు కర్నూల్ రామచందర్, దొడ్డిపాటి కనకయ్య, చిందం శంకర్, డైరీ శంకర్, సమ్మయ్య, రామగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కళాకారుడిగా గోనెల సమ్మన్న ముదిరాజ్ కు పురస్కార ప్రధానోత్సవం...

**కరపత్రం ప్రతినిధి, హుస్నాబాద్ /వీణవంక, డిసెంబర్ 27.**



ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఉత్తమ కళాకారులకు, ఉద్యమకారులకు పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం హుస్నాబాద్ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి,గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజు కళారంగానికి తాను చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ కళాకారుల పురస్కారాన్ని మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి, కరీంనగర్ నగర మాజి మేయర్ రవీందర్ సింగ్ చేతుల మీదుగా ప్రధానం చేసి సమ్మన్నను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక, అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్, సిపిఐ నాయకులు, కవి ,గాయకులు గడిపె మల్లేష్ ఉద్యమకారులు, కవులు, కళాకారులు, రచయితలు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ....



**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 27**

బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కరీంనగర్ లోని రెండు వేర్వేరు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ కు పొలవేణి గట్టుబాబు, మాడిషెట్టి అశోక్, అహల్య అనే ముగ్గురు క్షతగాత్రులను శుక్రవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఆయా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆస్పత్రి వైద్యులను కోరారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రమాదంలో మంగ అనే మహిళ మరణించడంతో పాటు ఆ కుటుంబానికి చెందిన మరో ముగ్గురు తీవ్రంగా గాయపడటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ శుభాకార్యానికి వేములవాడకు వెళ్లి తిరుగు ప్రయాణంలో వెంకట్రావుపల్లి వద్ద ప్రమాదానికి గురి కావడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. మంగ మృతికి ఎమ్మెల్యే సంతాపం తెలపడమే కాకుండా క్షతగాత్రులు వెంటనే కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గవ్వ రాజేందర్ రెడ్డి,అంతగిరి వినయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మన దేశ మాజీ ప్రధానమంత్రి దివంగత నేత మన్మోహన్ సింగ్ అకాల మరణానికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వొడితల ప్రణవ్.

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ డిసెంబర్ 27...**



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సాయంత్రం సమయంలో మన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కి ఘణ నివాళులు అర్పించిన హుజురాబాద్ పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరి స్వామి రెడ్డి వడ్లూరి విజయ్ కుమార్ హుజురాబాద్ హనుమాన్ టెంపుల్ చైర్మెన్ కొలిపాక శంకర్ లంకదాసరి లావణ్య హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు యేముల పుష్పలత ఆలేటి సుశీల యండి అఫ్సర్ ఎర్ర రవీందర్ ఎర్ర రమేష్ ఉప్పు శ్రీనివాస్ పటేల్ యండి చాంద్ పాషా గంట కిరణ్ రెడ్డి కొడం రజిత యండి ఇమ్రాన్ పుల్ల రాధ ప్రవీణ్ కన్నబోయిన శ్రీనివాస్ తిరుపతి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కుల నాగమణి యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల రాజు కుమార్ జమదగ్ని మధుకర్ యండి సాదిక్ బుర్ర రేణుకా నర్సింగ్ ఐలయ్య మోరె తిరుపతి యండి రియాజ్ గడ్డం రాఘవేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ మోసగాడికి చిక్కిన విద్యార్థి




**కరపత్రం దిన భద్రకా మెదక్ నర్సాపూర్.**

నర్సాపూర్ లోని బి వి ఆర్ ఐ టి కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్నటువంటి విద్యార్థి నవంబర్ నెలలో తాను వాట్సాప్ చూస్తుండగా ఒక గుర్తు లేని వ్యక్తి నుంచి వాట్సఅప్ మెసేజ్ రాదా అందులో లింక్ ఓపెన్ చేయగానే టెలిగ్రామ్ ఓపెన్ గా అందులో మెసేజ్ చేయగా, వారు రెస్టారెంట్స్ కి రేటింగ్ మరియు రివ్యూ ఇస్తే మీకు డబ్బులు ఇస్తామని మెసేజ్ రూపకంగా చెప్పగా ఫిర్యాదు అయినటువంటి గడ్డం బాలయోగి రేటింగ్స్ మరియు మెసేజ్ చేయగా కొంత డబ్బు రాదా మరలా టెలిగ్రామ్ యాప్ నుండి అతనికి డబ్బులు తిరిగిరాగా ఇలా పలుమార్లు సైబర్ నేరగాళ్లకు పలుమార్లు అతడి ఖాతా నుండి 28,500 తిరిగి రాకపోయేసరికి సైబర్ క్రైమ్ వాళ్లకి కంప్లైంట్ చేయగా నర్సాపూర్ పోలీస్ వారు

ఫిర్యాదు అయినటువంటి గడ్డం బాలయోగి తండ్రి విజయ్ వయసు 19 సంవత్సరాలు వృత్తి బి వి ఆర్ ఐ టి కాలేజ్ విద్యార్థి ప్రస్తుత నివాసం నర్సాపూర్, ఎన్/ఏ జుక్కల్ కామారెడ్డి గారి ఫిర్యాదు మేరకు నర్సాపూర్ ఎస్సై గారు బి లింగం గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి సంతాపం...

**– మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, డిసెంబర్ 27.**



వీణవంక మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్లశ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ... మన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నిన్న రాత్రి మృతి చెందడం పట్ల, శుక్రవారం మన రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించింది.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా వాణిజ్య మంత్రిగా ఆర్థిక సలహాదారుగా మన దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన నాయకులు మన్మోహన్ సింగ్ రెండుసార్లు మన దేశానికి ప్రధానమంత్రిగా చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందని సమాచార హక్కు చట్టం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టినటువంటి మహోన్నతమైన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమిక ను ప్రోషించినటువంటి మన్మోహన్ సింగ్ నేడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అనిఅన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ సీనియర్ నాయకులు గంగాడి రాజి రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఎజాజ్ పాషా, నాయకులు కాంతాల కొండల్ రెడ్డి, వీణవంక దిలీప్, ఎండీ హాజీమియా, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు రాకేష్, మోటం ఐలయ్య, వడ్డేపల్లి ఓదెలు, రెడ్డి రాజుల పోచాలు, ఓరేం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలం నూతన కమిటీ ఎన్నిక

**కరపత్రం రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 27.**



మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రామగిరి మండలం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా బొల్లపల్లి రజిత, మండల ప్రధాన కార్యదర్శి జిల్లెల వరలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షురాలు సిద్ధ శైలజ, సహాయ కార్యదర్శి ముత్తెర వేణి సంజన, అకౌంటెంట్ బెల్లంకొండ విజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు